సూర్యోదయ వార్త

తెలుగు దినపత్రిక

ప్రతి అక్షరం ప్రజల కోసం...

తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి: 2 | సంచిక : 52 | బుధవారం18.11. 2026 | పేజీలు :4 | వెల: 2

పోలీసులకు పదోన్నతి పండుగ

తెలంగాణ పోలీస్ శాఖలో పెండింగ్ ప్రమోషన్లకు పరిష్కారం

- ఏళ్ల నిరీక్షణకు తెర.. అధికారులకు భారీ ఊరట
- తొలుత 1991 బ్యాచ్ అధికారులకు పదోన్నతులు
- కమిటీ సిఫార్సులకు ఏకగ్రీవ ఆమోదం



హైదరాబాద్ సూర్యోదయ వార్త

తెలంగాణ పోలీస్ శాఖలో ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న పదోన్నతుల సమస్యకు ఎట్టకేలకు పరిష్కారం లభించింది. 1991, 1995, 1996 బ్యాచ్‌లకు చెందిన డీఎస్పీ, అదనపు ఎస్పీ అధికారుల ప్రమోషన్లకు మార్గం సుగమమైంది. దీంతో దీర్ఘకాలంగా పదోన్నతుల కోసం ఎదురుచూస్తున్న అధికారులకు భారీ ఊరట కలగనుంది.

పదోన్నతుల ప్రక్రియలో నెలకొన్న సాంకేతిక, న్యాయపరమైన చిక్కులను పరిష్కరించేందుకు ఉన్న తాధికారులు గతంలో సంబంధిత అధికారు లతో సమావేశమయ్యారు. సామరస్యపూర్వక పరిష్కారా నికి సహకరించాలని కోరారు. దీనికి స్పందించిన అధికారులు తమ కోర్టు కేసులను ఉపసంహరిం చుకున్నారు. డీజీపీ నిర్ణయాలపై విశ్వాసం వ్యక్తం చేస్తూ, ప్రతికూల నిర్ణయాలు వచ్చినా న్యాయపరమైన చర్యలకు వెళ్లబోమని అఫిడవిట్లు సమర్పించారు.

సీనియారిటీ, ఖాళీలపై సమగ్ర పరిశీలన

డీజీపీ కార్యాలయం, ఐజీ (పర్సనల్)తో కూడిన కమి టీ గత కొన్ని నెలలుగా పదోన్నతులకు సంబం ధించిన అంశాలపై సమగ్రంగా కసరత్తు చేసింది. సీనియారిటీ జాబితాలు, ఖాళీలు, సీనియారిటీ వివాదాలు, ప్రభుత్వ ఉత్తర్వులు, పెండింగ్ కోర్టు కేసులను పరిశీలించి సిఫార్సులు రూపొందించింది. తాజాగా నిర్వహించిన సమావేశంలో కమిటీ సిఫా ర్సులను అధికారుల ముందు ఉంచారు. అందు బాటులో ఉన్న ఖాళీల ఆధారంగా ప్రతి అధికారికి ఏ ర్యాంకులో, ఏ తేదీ నుంచి పదోన్నతి కల్పించాలనే ప్రతిపాదనలను



సమ్మక్క సాగర్ ఎన్ఓసీపై ఛత్తీస్‌గఢ్ హామీ

ఎన్ఓసీ ప్రక్రియను త్వరగా పూర్తి చేస్తామన్న సీఎం విష్ణుదేవ్ సాయ్

ముంపు బాధితులకు నిబంధనల మేరకు పరిహారం చెల్లించేందుకు తెలంగాణ సిద్ధం

రాయ్‌పూర్‌లో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి భేటీ



సమ్మక్క సాగర్ బ్యారేజీకి నిరభ్యంతర పత్రం (ఎన్ఓసీ) జారీ ప్రక్రియను వీలైనంత త్వరగా పూర్తి చేస్తామని ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయ్ హామీ ఇచ్చారు. తెలంగాణ ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి, నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి మంగళవారం రాయ్‌పూర్‌లో ఆయనతో భేటీ అయ్యారు. ప్రాజెక్టుకు అవసరమైన ఎన్ఓసీని త్వరగా ఇవ్వాలని కోరారు. వారి అభ్యర్థనకు సానుకూలంగా స్పందించిన సాయ్, ప్రజాహితాన్ని దృష్టిలో ఉంచుకొని మిగిలిన అనుమతుల ప్రక్రియను వేగవంతం చేస్తామని తెలిపారు. సమ్మక్క సాగర్ అంశానికి పరిష్కారం లభిస్తే గోదావరి జలాల వినియోగంలో అంతర్రాష్ట్ర సహకారానికి ఆదర్శంగా నిలుస్తుందని సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. చర్చలు, శాస్త్రీయ అంచనాల ద్వారా అభివృద్ధి పనులను ముందుకు తీసుకెళ్తూనే స్థానికుల ప్రయోజనాలను కాపాడవచ్చని అన్నారు.

హైదరాబాద్ సూర్యోదయ వార్త

ముంపు అంశాల పరిశీలనకు, ఉమ్మడి సర్వేలు, వివరాల నిర్ధారణకు సహకరించిన ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం, జలవనరుల శాఖ, బీజాపూర్ జిల్లా అధికారులు, సాంకేతిక బృందాలకు కృతజ్ఞతలు తెలిపారు. సహకార సమాఖ్య స్ఫూర్తితో ఇరు రాష్ట్రాలకూ ప్రయోజనం చేకూరే పరిష్కారాన్ని తెలంగాణ కోరుకుంటోందని స్పష్టం చేశారు. ముంపు బాధితులకు పరిహారం ముంపు, బ్యారేజీ వల్ల ఎగువన నీరు ఎగదన్నే ప్రభావంపై ఛత్తీస్‌గఢ్ లేవనెత్తిన అంశాలను పరిగణనలోకి తీసుకుంటున్నామని తెలంగాణ నేతలు తెలిపారు. వర్తించే చట్టాలు, నిబంధనల మేరకు పరిహారం చెల్లించేందుకు, అవసరమైతే ఆ మొత్తాన్ని ముందుగానే జమ చేసేందుకు సిద్ధమని గతంలోనే పలుమార్లు తెలియజేశామన్నారు. ముంపు అంచనా, వివరాల నిర్ధారణకు అయ్యే ఖర్చునూ భరిస్తామని చెప్పారు. బ్యారేజీ వల్ల ఎగువన ముంపు ప్రభావంపై స్వతంత్ర అధ్యయనం చేసే బాధ్యతను ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం ఐఐటీ ఖరగ్‌పూర్‌కు అప్పగించింది.

ఛత్తీస్‌గఢ్ అధికారులు కోరిన సమగ్ర అధ్యయనాలు, సర్వేల కోసం తెలంగాణ ఇప్పటికే సుమారు రూ. 9.8 కోట్లు చెల్లించింది. సమావేశంలో ప్రస్తావించిన అధ్యయన వివరాల ప్రకారం, భారీ వరదల సమయంలో అదనంగా ప్రభావితమయ్యే విస్తీర్ణం 100 ఎకరాల లోపే ఉంటుంది. పూర్తి నిల్వ మట్టం వద్ద నదీ భాగాన్ని మినహాయిస్తే సుమారు 32 ఎకరాల ప్రైవేటు భూమి ముంపునకు గురవుతుంది. ఇరు రాష్ట్రాల అధికారులు ఇప్పటికే ఉమ్మడి సర్వే లు చేపట్టారు. రెండు రాష్ట్రాలూ అంగీకరించిన విధానంలో ముం పు బాధితులుగా గుర్తించిన ప్రతి భూ యజమానికీ పరిహారం చెల్లించేందుకు తెలంగాణ సిద్ధంగా ఉందని నేతలు తెలిపారు.

రూ.2 వేల కోట్లతో బ్యారేజీ నిర్మాణం

తొలి దశలో 50 టీఎంసీల నీటిని వినియోగించుకునేలా, 22.5 టీఎంసీల నిల్వ సామర్థ్యంతో 2009లో 'పీవీ నరసింహారావు కంతనపల్లి సుజల స్రవంతి ప్రాజెక్టు'ను ప్రతిపాదించారు. సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్) తయారీకి కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ) 2012 మార్చి 2న సూత్రప్రాయ సమ్మతి తెలిపింది. 2014లో తెలంగాణ రాష్ట్రం

రేపు సిద్దిపేటలో ముఖ్యమంత్రి బహిరంగ సభ

- ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి పొన్నం ప్రభాకర్
- సభకు భారీగా తరలిరానున్న ప్రజలు, కాంగ్రెస్ శ్రేణులు
- సభ ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్



33 ఏళ్లుగా నరకయాతన.. ఆదుకోండి ప్లీజ్...

- కుమార్తెకు ప్రభుత్వ ఉద్యోగం, తనకు మందులు ఇప్పించండి
- బండి సంజయ్‌కు మాజీ సర్పంచ్ వినతి
- న్యాయం జరిగేలా చేస్తానని బండి సంజయ్ హామీ



హైదరాబాద్‌కు నితిన్ గడ్కరీ



- రేపు ఇండియన్ రోడ్స్ కాంగ్రెస్ సదస్సుకు హాజరు
- సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి, మంత్రి కోమటిరెడ్డితో కలిసి సదస్సు ప్రారంభం
- తెలంగాణ జాతీయ రహదారుల పురోగతిపై ప్రత్యేక సమీక్ష

రేవంత్, రాహుల్ దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాలి..

ఏల్లేటి మహేశ్వర్ రెడ్డి బీజేపీ శాసన పక్ష నాయకులు

- వివరాలు 2 లో..



యాదాద్రి వెలుగులతో విద్యుత్ రంగానికి కొత్త బలం

- 4,000 మెగావాట్ల పూర్తి సామర్థ్యంతో ఉత్పత్తికి సర్కారు కార్యాచరణ
- బొగ్గు సరఫరా వ్యవస్థ బలోపేతానికి యుద్ధప్రాతిపదికన చర్యలు
- నైనీ, ఎంసీఎల్, ఈసీఎల్ నుంచి నిరంతర బొగ్గు సరఫరాకు పక్కా ఏర్పాట్లు
- రబీ సీజన్‌లో పూర్తి స్థాయి ఉత్పత్తికి టీజీ జెన్‌కో సన్నద్ధం



హైదరాబాద్ సూర్యోదయ వార్త

తెలంగాణ విద్యుత్ రంగాన్ని మరింత పటిష్టం చేస్తూ, రాష్ట్ర విద్యుత్ అవసరాలను సమర్థంగా తీర్చే దిశగా ప్రజా ప్రభుత్వం కీలక చర్యలు చేపట్టింది. యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రాన్ని పూర్తి స్థాయి ఉత్పత్తి సామర్థ్యంతో అందుబాటులోకి తీసుకురావ డంపై ప్రత్యేక దృష్టి సారించింది. 4,000 మెగావాట్ల సామర్థ్యం కలిగిన ఈ భారీ విద్యుత్ ప్రాజెక్టులో ఇప్పటికే నాలుగు యూనిట్లు విజయవంతంగా విద్యు త్ ఉత్పత్తి చేస్తుండగా, ఐదో యూనిట్ కూడా విద్యు త్ సరఫరా వ్యవస్థకు అనుసంధానమైంది. డిసెంబర్ లో ఐదో యూనిట్ వాణిజ్య ఉత్పత్తి ప్రారం భం కానుంది. మరోవైపు బొగ్గు సరఫరా వ్యవస్థలోని సాంకేతిక సమస్యలను పరిష్కరించి, రానున్న రబీ సీజన్‌లో ఐదు యూనిట్ల ద్వారా పూర్తి స్థాయిలో 4,000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేసేందుకు తెలంగాణ విద్యుత్ ఉత్పత్తి సంస్థ (టీజీ జెన్‌కో) సమగ్ర కార్యాచరణ ప్రణాళికను అమలు చేస్తోంది.

యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రం తెలంగాణ విద్యుత్ రంగానికి కీలకమైన ఆస్తిగా నిలవనుంది. ఒక్కోటి 800 మెగావాట్ల సామర్థ్యంతో మొత్తం ఐదు యూనిట్లను ఏర్పాటు చేసిన ఈ ప్రాజెక్టు అనేక సవా ళ్లను అధిగమించి ప్రారంభోత్సవ దశకు చేరుకుంది. కరోనా మహమ్మారి, అటవీ అనుమతులు, రైల్వే భూ ముల సమస్యలతో పాటు పర్యావరణ అనుమతులకు సంబంధించి జాతీయ హరిత ట్రిబ్యునల్ ఆదేశాల కారణంగా పనుల్లో జాప్యం జరిగినప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో ప్రాజెక్టును తిరిగి వేగవంతం చేసింది. పర్యావరణ ప్రభావ అంచనా అధ్యయనాలు, ప్రజాభిప్రాయ సేకరణను తిరిగి పూర్తి చేసి 2024 ఫిబ్రవరిలో పనులను పునఃప్రారంభిం చారు. ప్రభుత్వ నిరంతర పర్యవేక్షణ, అధికారుల సమన్వయంతో



పెన్షన్ ప్రాసీడింగ్ కార్డుల పంపిణీలో రాజకీయ రగడ

రేణుక గార్డెన్స్‌లో పల్లా రాజేశ్వర్ రెడ్డి - ఎంపీ చామల మధ్య తీవ్ర వాగ్వాదం

- లబ్ధిదారుల కార్యక్రమంలో నేతల మధ్య మాటల యుద్ధం
- గత బీఆర్ఎస్ ప్రభుత్వ అవినీతి, అక్రమాలపై ఎంపీ చామల నిలదీత
- ప్రశ్నలకు సమాధానం చెప్పలేకపోయిన పల్లా

గుజరాత్ పారిశ్రామికవేత్తలకు తెలంగాణ ఆహ్వానం



అహ్మదాబాద్, వెలుతురు నవంబర్ 17

- దక్షిణాదిలో హైదరాబాద్‌ను రెండో వ్యాపార కేంద్రంగా మలచుకోండి: మంత్రి శ్రీధర్‌బాబు
- 189 బిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణ.. 10.75 శాతం వృద్ధితో దేశంలోనే ముందంజ
- డేటా కేంద్రాలు, ఎలక్ట్రానిక్స్, విద్యుత్ వాహనాలు, విమానయాన, రక్షణ రంగాల్లో పెట్టుబడులకు విస్తృత అవకాశాలు
- డిసెంబర్ 7 నుంచి 9 వరకు భారత్ భవిష్యత్ నగరంలో ప్రపంచ పెట్టుబడుల సదస్సు

గుజరాత్ పారిశ్రామికవేత్తలు తమ వ్యాపార కార్యకలాపాలను తెలంగాణకు విస్తరించి, హైదరా బాద్‌ను దక్షిణ భారతదేశంలో రెండో ప్రధాన వ్యాపా ర కేంద్రంగా మలచుకోవాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమ లు, వాణిజ్య శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పిలుపునిచ్చారు. డేటా కేంద్రాలు, ఎలక్ట్రానిక్స్, అధు నాతన తయారీ, విద్యుత్ వాహనాలు, విమాన యాన, రక్షణ, సమాచార సాంకేతిక రంగాల్లో పెట్టు బడులకు విస్తృత అవకాశాలున్నాయని తెలిపారు.

డిసెంబర్ 7 నుంచి 9 వరకు భారత్ భవిష్యత్ నగరంలో నిర్వహించనున్న తెలంగాణ ప్రపంచ పెట్టుబడుల సదస్సు-2026 సన్నాహాల్లో భాగంగా ఫిక్కీతో కలిసి మంగళవారం అహ్మదాబాద్‌లో నిర్వహించిన పారిశ్రామికవేత్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. గుజరాత్ నుంచి పెట్టుబడులను

వెంకటాపురం మేజర్ గ్రామ పంచాయతీకి రెగ్యులర్ కార్యదర్శిని నియమించాలి..

ములుగు జిల్లా జీఎస్పీ అధ్యక్షులు పూనెం ప్రతాప్ డిమాండ్



వెంకటాపురం. నూగూరు. నవంబర్ 17 (సూర్యోదయ వార్త.)

ములుగు జిల్లా వెంకటాపురం మేజర్ గ్రామ పంచాయతీకి నియమితంగా కార్యదర్శిని నియించాలని జిఎస్పి జిల్లా అధ్యక్షుడు పూనెం ప్రతాప్ డిమాండ్ చేశారు.వెంకటాపురం మండల కేంద్రంలో కొమరం భీం విగ్రహం ఆవరణంలో గోండ్వానా సంక్షేమ పరిషత్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో జిఎస్పి విద్యార్థి విభాగం నాయకులు పూనెం నితిన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో.గోండ్వానా సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా అధ్యక్షులు పూనెం ప్రతాప్ హాజరై మాట్లాడుతూ.ఏజెన్సీ ప్రాంతమైన వెంకటాపురం మేజర్ గ్రామపంచాయతీకి రెగ్యులర్ కార్యదర్శి లేకపోవడంతో స్థానిక ప్రజలకు అనేక సమస్యలు తలెత్తుతున్నాయని అన్నారు.వెంకటాపురం గ్రామ పంచాయతీ ఇంచార్జిగా వ్యవహరిస్తున్న కార్యదర్శి ఎల్టిఆర్, 1/70 చట్టానికి విరుద్ధంగా వలస గిరిజనేతరుల అక్రమ నిర్మాణాలకు ఇష్టానుసారంగా పర్మిషన్లు ఇస్తూ,ఏజెన్సీ చట్టాలు నిర్వీర్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.వెంకటాపురం మేజర్ గ్రామపంచాయతీ నుండి బదిలీగా పంపించి,మళ్ళీ అదే కార్యదరికి తిరిగి వెంకటాపురం మేజర్ గ్రామపంచాయతీకి ఇన్చార్జిగా విధులు నిర్వహించడం పట్ల స్థానిక ప్రజానికానికి చాలా అనుమానాలకు తావిస్తుంది,దిన్ని జిల్లా అధికారులు ఒక్కసారి పరిశీలన చేయాలని తెలిపారు.దీని వెనుక ఉన్న అంతర్యామి ఏమిటో జిల్లా పంచాయతీ అధికారులు తేల్చిచెప్పాలని డిమాండ్ చేశారు. స్థానికంగా నివసిస్తున్న ఆదివాసులకు ఇంటి పన్నులు మంజూరు చేయకుండా అనేక ఇబ్బందులు పెడుతూ,ఆదివాసి కుటుంబాలను చిన్నాభిన్నం చేస్తున్న పరిస్థితులు తలెత్తుతున్నాయని ఆయన తీవ్రస్థాయిలో మండిపడ్డారు. 1/70కి విరుద్ధంగా మైదాన ప్రాంతాల నుండి అక్రమ వలసలు వస్తున్నప్పటికీ వాళ్లని నిరోధించకుండా వాళ్లకి అండగా నిలబడుతూ వారి అక్రమ భవనాలకు ఇంటి పన్ను మంజూరు చేస్తూ,1/70 ఎల్ టి ఆర్ చట్టాన్ని పాతర వేస్తున్నారనీ ఆవేదన వ్యక్తం చేశారు.జిల్లా అధికారులు వెంటనే ఈ సమస్యల మరల పునరావృతం కాకుండా ఉండాలంటే వెంటనే వెంకటాపురం మేజర్ గ్రామపంచాయతీకి శాశ్వతంగా కార్యదర్శిని నియమించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కుంజా ప్రకాష్,పూనెం పార్థు,చంటి తదితరులు పాల్గొన్నారు.

గోదావరి తీరాన పరుగుల పండుగ..

- **గిరిజన సంస్కృతికి వేదికగా గోదావరి రివర్ మారథాన్**
- **గోదావరి రివర్ మారథాన్‌కు ఐటీడీఏ సంపూర్ణ సహకారం**
- **డిసెంబర్ 6న భద్రాచలంలో మారథాన్..**

పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పీవో బి. రాహుల్ పిలుపు



భద్రాచలం, నవంబర్ 17. (సూర్యోదయ వార్త ప్రతినిధి):

భద్రాచలంలో డిసెంబర్ 6న నిర్వహించనున్న గోదావరి రివర్ మారథాన్--2026 విజయవంతానికి ఐటీడీఏ తరఫున సంపూర్ణ సహకారం అందిస్తామని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ వెల్లడించారు. మంగళవారం ఐటీడీఏ కార్యాలయంలో మారథాన్ నిర్వాహక సంస్థ సొసైటీ ఫర్ తెలంగాణ రన్నర్స్ ప్రతినిధులు పీవోను మర్యాదపూర్వకంగా కలిసి మారథాన్ నిర్వహణకు సంబంధించిన వివరాలను వివరించి, ప్రచార పోస్టర్‌ను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా పీవో బి. రాహుల్ మాట్లాడుతూ.. పవిత్ర గోదావరి నది తీరాన నిర్వహించనున్న ఈ మారథాన్ కేవలం క్రీడాకారులకే పరిమితం కాకుండా కుటుంబాలు, పిల్లలు, యువత సైతం ఉత్సాహంగా పాల్గొనే ప్రజా వేడుకగా నిలుస్తుందన్నారు. మారథాన్‌లో కొత్తగా పాల్గొనేవారిని ప్రోత్సహించేందుకు ఐదు కిలోమీటర్ల విభాగాన్ని ఏర్పాటు చేశారని, ఈ విభాగాన్ని పరుగెత్తడంతో పాటు నడుస్తూ కూడా పూర్తి చేయవచ్చని తెలిపారు. మారథాన్‌లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

అనంతరం నిర్వాహకులు మాట్లాడుతూ ఐటీడీఏ ఉద్యోగులు, శిక్షణార్థులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో మారథాన్‌లో పాల్గొనేలా ప్రోత్సహించాలని పీవోను కోరారు. గిరిజనులు తయారు చేసే నాణ్యమైన ఉత్పత్తులను రన్నర్లకు అందించే రేస్ కిట్ గిఫ్ట్ ప్యాక్‌లో చేర్చడం ద్వారా గిరిజన ఉత్పత్తిదారులకు ప్రత్యక్షంగా ఆదాయం కల్పించే అవకాశం ఉంటుందని వివరించారు. అదేవిధంగా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చే పర్యాటకులకు భద్రాచలంలోని గిరిజన మ్యూజియం, భద్రగిరి మార్ట్‌లను పరిచయం చేయనున్నట్లు తెలిపారు.గిరిజన సంస్కృతి, సంప్రదాయాలు, వారి ఉత్పత్తులను విస్తృతంగా ప్రజలకు చేరువ చేయాలనే లక్ష్యంతో ఇప్పటికే తమ ప్రచార కార్యక్రమాల్లో గిరిజన మ్యూజియం, భద్రగిరి మార్ట్‌లకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని నిర్వాహకులు పేర్కొన్నారు. ఐటీడీఏ సహకారంతో ఈ మారథాన్ భద్రాచల ప్రాంత గిరిజనుల కళా నైపుణ్యానికి, ప్రతిభకు, ఉత్పత్తులకు మంచి వేదికగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. దీనిపై పీవో సానుకూలంగా స్పందిస్తూ నిర్వాహకులను అభినందించారు.డిసెంబర్ 6న భద్రాచలం పట్టణంలోని హరిత హోటల్ సమీపం నుంచి మారథాన్ ప్రారంభం కానుంది. ఇందులో 5 కిలోమీటర్లు, 10 కిలోమీటర్లు, 21 కిలోమీటర్ల హాఫ్ మారథాన్, 42 కిలోమీటర్ల ఫుల్ మారథాన్ విభాగాలు నిర్వహించనున్నారు. మారథాన్‌లో పాల్గొనే ప్రతి ఒక్కరికీ టీ షర్ట్, మెడల్, అల్పాహారం, ఫోటోలు, గిఫ్ట్ బ్యాగ్ అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

మారథాన్‌లో పాల్గొనదలచిన వారు నవంబర్ 22వ తేదీలోగా తమ పేర్లను నమోదు చేసుకోవాలని, రిజిస్ట్రేషన్ గడువును పొడిగించే అవకాశం లేదని స్పష్టం చేశారు. ఆసక్తి గలవారు **godavaririvermarathon.com** వెబ్‌సైట్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి (జనరల్) డేవిడ్ రాజ్, మారథాన్ సొసైటీ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

విశేషంగా శివకళ్యాణం జరిపించిన ఆలయ అర్చకులు

చర్ల, 2026,నవంబర్ 17,సూర్యోదయవార్త న్యూస్ :

చర్ల మండలం,తేగడ గ్రామపరిధిలోని శివాలయం నందు కోటిసోమవారం సందర్భంగా ఆలయ అర్చకులు శివకళ్యాణం కార్యక్రమం గజ్జి.అశోక్, స్వరూప దంపతుల ఆధ్వర్యంలో విశేషంగా జరిపించారు. అనంతరం మంగళవారం ఉదయం ఐదుగంటల నుండి ప్రభుత్వ ఉపాధ్యాయులు మేకల అశోక్,ఇల్లందు వాస్తవ్యులుచే వీరేశ్వర స్వామికి మహాణపతి పూజ,విశేష రుద్రాభిషేకం, సుబ్రహ్మణ్య హవనం,రుద్ర హోమం









చేయించడం జరిగింది.ఈ కార్యక్రమం ఆలయ నిర్వాహకులు యల్లమందల.శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో అర్చకులు భాను ప్రకాష్ వైదిక క్రియలు నిర్వహణ చేశారు.కార్తీక సోమవారం సందర్భంగా ఆలయంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భక్తి శ్రద్దలతో పూజలు నిర్వహించడం జరిగింది.

విద్యార్థుల సృజనాత్మకతకు ప్రశంసలు.. గిరిజన సంస్కృతి పరిరక్షణకు పిలుపు

- **ఈఎంఆర్ఎస్ క్లస్టర్-|| స్థాయి సాంస్కృతిక ఉత్సవం--2026లో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు.**

భద్రాద్రి కొత్తగూడెం, దుమ్ముగూడెం, నవంబర్ 17. (సూర్యోదయ వార్త ప్రతినిధి):

గిరిజన విద్యార్థుల్లో దాగి ఉన్న కళాత్మక ప్రతిభను వెలికితీసి, వారిలో సృజనాత్మకతను పెంపొందించేందుకు సాంస్కృతిక ఉత్సవాలు ఎంతగానో దోహద పడతాయని భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు పేర్కొన్నారు. చదువుతో పాటు కళలు, సాహిత్యం, సంగీతం, నృత్యం, సంప్రదాయాలపై విద్యార్థులు ఆసక్తి పెంపొందించుకోవాలని ఆయన సూచించారు. దుమ్ముగూడెం మండలం సీతారాంపురం గ్రామంలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ (ఈఎంఆర్ఎస్)లో నిర్వహించిన ఈఎంఆర్ఎస్ క్లస్టర్-II స్థాయి సాంస్కృతిక ఉత్సవం--2026 కార్యక్రమానికి ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు ఆయనకు ఘన స్వాగతం పలికారు.

విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకునేలా.

ఉత్సవాల్లో భాగంగా ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థులు తమ కళా నైపుణ్యాన్ని, సృజనాత్మకతను





ప్రదర్శిస్తూ ఉత్సాహంగా పాల్గొన్నారు. సంగీతం, నృత్యం, సాహిత్యం, రంగస్థల కళలు, దృశ్య కళలు వంటి విభిన్న అంశాల్లో విద్యార్థులు తమ ప్రతిభను చాటుకునేలా పోటీలు, ప్రదర్శనలు నిర్వహించారు. విద్యార్థుల ప్రదర్శనలను ఎమ్మెల్యే ఆసక్తిగా తిలకించి వారిని అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థుల్లో కేవలం విద్యాపరమైన ప్రతిభ మాత్రమే కాకుండా కళలు, క్రీడలు, సాంస్కృతిక రంగాల్లోనూ అపారమైన సామర్థ్యం ఉంటుందని అన్నారు. ఇలాంటి ఉత్సవాలు విద్యార్థులకు తమ ప్రతిభను ప్రదర్శించడానికి మంచి అవకాశాన్ని కల్పిస్తాయని, పోటీతత్వం, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి చదువుతో పాటు తనకు ఆసక్తి ఉన్న కళారంగంలోనూ నైపుణ్యాన్ని పెంచుకోవాలని సూచించారు.

గిరిజన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాలి.

గిరిజనుల సంస్కృతి, సంప్రదాయాలు ఎంతో విశిష్ట మైనవని, వాటిని భావితరాలకు అందించాల్సిన బాధ్యత యువతపై ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. విద్యార్థులు తమ ప్రాంతీయ కళలు, జానపద సంప్రదాయాలు, సాంస్కృతిక వారసత్వంపై అవగాహన పెంపొందించుకోవాలని అన్నారు. ఆధునిక విద్యను అభ్యసిస్తూనే తమ మూలాలు, సంస్కృతి, సంప్రదాయాలను గౌరవించాలని సూచించారు. ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలు గిరిజన విద్యార్థులకు విద్యతో పాటు వారి సర్వతోముఖాభివృద్ధికి అవసరమైన అవకాశాలను కల్పిస్తున్నాయని పేర్కొన్నారు. ఇలాంటి సాంస్కృతిక ఉత్సవాలు విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను గుర్తించడంతో పాటు భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగడానికి దోహదపడతాయని అన్నారు. కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించిన పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, సిబ్బందిని ఎమ్మెల్యే అభినందించారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ విజయంద్ర సింగ్, వైస్ ప్రిన్సిపాల్ నీరజ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

విద్య, క్రీడలు, కళల్లో చిన్నారుల సత్తా.. కలెక్టరేట్‌లో అభినందనల వెల్లువ

- **బాలల ప్రతిభకు గుర్తింపు.. బంగారు భవిష్యత్తుకు ప్రోత్సాహం.**
- **బాలల హక్కుల పరిరక్షణపై అవగాహన.. జాతీయ, రాష్ట్ర స్థాయిలో రాణించిన విద్యార్థులకు అభినందనలు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచ, నవంబర్ 17. (సూర్యోదయ వార్త ప్రతినిధి):

చిన్నారుల చిరునవ్వుల్లోనే సమాజ భవిష్యత్తు దాగి ఉందని, వారి కలలను సాకారం చేయడానికి తగిన అవకాశాలు, ప్రోత్సాహం కల్పించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పలువురు అధికారులు పేర్కొన్నారు. బాలల హక్కుల వారోత్సవాల్లో భాగంగా జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా స్థాయి బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాలల హక్కుల పరిరక్షణ, విద్య, ఆరోగ్యం, భద్రతతో పాటు చిన్నారుల ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడంపై ప్రత్యేక దృష్టి సారించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వేణుగోపాల్ బెలూన్లు ఎగురవేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలలే దేశ భవిష్యత్తు అని, ప్రతి చిన్నారికి నాణ్యమైన విద్య, మెరుగైన ఆరోగ్యం, పోషకాహారం, రక్షణ అందినప్పుడే వారు సంపూర్ణంగా అభివృద్ధి చెందుతారని అన్నారు. బాల్యం అనేది ప్రతి ఒక్కరి జీవితంలో అత్యంత విలువైన దశ అని, ఈ దశలో పిల్లలకు ప్రేమ, ఆప్యాయతతో పాటు సరైన మార్గదర్శకత్వం, ప్రోత్సాహం అందించాలని సూచించారు. బాలల హక్కులకు భంగం కలగకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, అధికారులు, సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని





పేర్కొన్నారు. వివిధ రంగాల్లో రాణిస్తున్న చిన్నారులకు ప్రత్యేక గుర్తింపు. బాలల దినోత్సవ వేడుకల్లో భాగంగా వివిధ రంగాల్లో తమ ప్రతిభను చాటుకుంటూ జిల్లాకు గుర్తింపు తీసుకొస్తున్న చిన్నారులను అధికారులు ప్రత్యేకంగా అభినందించారు. జాతీయ స్థాయిలో హాకీ జట్టుకు ఎంపికైన టీజీ ఎస్సీ బాలికల గురుకుల విద్యాలయానికి చెందిన లోహితను ప్రత్యేకంగా ప్రశంసించారు. పర్యావరణ పరిరక్షణ పట్ల ఆసక్తితో మొక్కలు నాటడంలో విశేష ప్రతిభ కనబరిచిన విశ్వమిత్ర చౌహాన్‌ను, రాష్ట్రస్థాయిలో కూచిపూడి నృత్య ప్రదర్శనలు ఇచ్చి తన కళా నైపుణ్యాన్ని చాటుకున్న వీణను అభినందించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రతి చిన్నారిలోనూ ఏదో ఒక ప్రత్యేక ప్రతిభ దాగి ఉంటుందని, దానిని గుర్తించి సరైన వేదిక కల్పిస్తే వారు ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని అన్నారు. చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక కళలు, సామాజిక సేవ, పర్యావరణ పరిరక్షణ వంటి రంగాల్లో పిల్లలను ప్రోత్సహించాలని సూచించారు. చిన్నారులను అభినందించడం, వారి విజయాలను గుర్తించడం ద్వారా వారిలో ఆత్మవిశ్వాసం, పట్టుదల, సృజనాత్మకత పెంపొందుతాయని పేర్కొన్నారు.



బాలలకు సురక్షితమైన వాతావరణం కల్పించడం, బాల కార్మిక వ్యవస్థ, బాల్యవివాహాలు, బాలలపై వేధింపులను అరికట్టడం, ప్రతి చిన్నారికి విద్యా హక్కు అందేలా చూడటం అత్యంత ముఖ్యమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. బాలల సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా గుర్తించి, సకాలంలో పరిష్కరించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. బాలల హక్కులపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు సంతకాల సేకరణ వంటి కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు కట్టుపల్లి అంబేద్కర్, సుమిత్రాదేవి, సాదిక్ పాషా, జిల్లా సంక్షేమ అధికారిణి మంగతార, ఆర్ఎస్ఐ రమాదేవి, లేబర్ ఆఫీసర్ నాగరాజు, డీపీఓ నవీన్, డీసీపీవో హరికుమారి, డీసీపీయూ సిబ్బంది, చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 సిబ్బంది, డీహెచ్ఈడబ్ల్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గజ్జెల సుమన్‌కు సేవారత్న అవార్డు.

ప్రభుత్వ ఉపాధ్యాయుడికి. అరుదైన గౌరవం...



ఏటూరు నాగారం. ములుగు జిల్లా. నవంబర్ 17 (సూర్యోదయ వార్త. ములుగు ప్రతినిధి)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, గుంటూరు జిల్లా కేంద్రంలో గల రెవెన్యూ కల్యాణ మండపంలో అఖిలభారత ఎన్జీవోస్ వెల్ఫేర్ అసోసియేషన్ కేబీఆర్ ఫౌండేషన్ 8వ వార్షికోత్సవం సందర్భంగా వారి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన సమాజ సేవకుల ఆత్మీయ సమ్మేళనంలో భారతదేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన సమాజ సేవకులకు అవార్డుల ప్రధానోత్సవం జరిగింది. ఈ సందర్భంగా ఏటూరునాగారంకు చెందిన హనుమకొండ జిల్లాలో ప్రభుత్వ ఉపాధ్యాయుడుగా పని చేస్తున్న సామాజిక సేవకుడు, బ్లడ్ డోనర్ మోటివేటర్ గజ్జెల సుమన్ జాతీయ సేవారత్న–2026 అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా కేబీఆర్ ఫౌండేషన్ అధ్యక్షుడు కొడవటిగంటి బాలరాజు, ఆర్కే ఫౌండేషన్ అధ్యక్షుడు రామకృష్ణ, సర్వ్ నీడ్ గౌతమ్ కుమార్, డాక్టర్ మునీర్ షరీఫ్ ఇతర అతిథుల సమక్షంలో శాలువాతో సత్కరించి అవార్డుతో సన్మానించడం జరిగింది. గజ్జెల సుమన్ హనుమకొండలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల, రంగంపేటలో ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా విధులు నిర్వర్తిస్తూనే ఇప్పటివరకు 21 సార్లు రక్తదానం చేయడంతో పాటు గత కొన్ని సంవత్సరాలుగా ఎంతోమందికి రక్తదానం మీద అవగాహన కల్పించడం, వారిచే రక్తదానం చేయించడం జరిగింది. అదేవిధంగా అనేక అనాధశ్రమాలు, వృద్ధాశ్రమాలలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. కరోనాకాలంలో ఫుట్ పాత్ మీద, రోడ్లపై ఉన్న అనాధలకు వృద్ధులకు ఆహార ప్యాకెట్లు పంచడం జరిగింది. ఎంతోమంది పేదవారికి నిత్యావసర సరుకులు దాతల సహకారంతో అందించడం జరిగింది. అదేవిధంగా ఆసుపత్రిలో ఉన్న పేషంట్ లకు, ఆపదలో ఉన్నవారికి మరియు నిరుపేద విద్యార్థులకు దాతల సహకారంతో ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ విధంగా అనేక సామాజిక కార్యక్రమాలు నిర్వహించి పలు సంస్థల నుండి పురస్కారాలు అందుకున్నారు. ఈ సందర్భంగా గజ్జెల సుమన్ ను రంగంపేట ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి. అనంతలక్ష్మి తో పాటు ఇతర ఉపాధ్యాయులు, సామాజిక కార్యకర్తలు, సన్నిహితులు అభినందించడం జరిగింది..

నెహ్రూ జయంతి సందర్భంగా క్రీడా పోటీలు..

క్రికెట్‌లో పేరూరు పాంథర్స్ ఘన విజయం.





వాజేడు. ములుగు జిల్లా నవంబర్ 17 (సూర్యోదయ వార్త)

భారత తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జన్మదినం (జాతీయ బాలల దినోత్సవం) సందర్భంగా ధర్మవరం, అయ్యవారిపేట, చింతూరు గ్రామపంచాయతీల ఆధ్వర్యంలో మంగళవారం సర్పంచుల నేతృత్వంలో క్రికెట్, షటిల్. క్రీడా పోటీలను నిర్వహించారు.ఈ సందర్భంగా వాజేడు మండలంలోని వివిధ ప్రభుత్వ శాఖల ఉద్యోగుల మధ్య క్రికెట్ పోటీ నిర్వహించారు. పేరూరు పాంథర్స్ వర్సెస్ గొల్లగూడెం వారియర్స్ జట్లు తలపడ్డాయి.టాస్ గెలిచిన పేరూరు పాంథర్స్ జట్టు తొలుత బ్యాటింగ్ ఎంచుకుని నిర్ణీత ఆటలో 70 పరుగులు సాధించింది. అనంతరం 71 పరుగుల విజయలక్ష్యంతో బరిలోకి దిగిన గొల్లగూడెం వారియర్స్ జట్టు 50 పరుగులకే ఆలౌట్ అయింది. దీంతో పేరూరు పాంథర్స్ జట్టు ఘన విజయం సాధించింది.

హలో ఆదివాసీ చలో హైదరాబాద్ డిసెంబర్ 9..

- నర్సింహాసాగర్ ఆదివాసీలు..

- మండలతుడుందెబ్బ అధ్యక్షులు,కోరేం. మొగిలి..



మంగపేట. ములుగు జిల్లా. నవంబర్ 17 (సూర్యోదయ వార్త)

లక్ష విల్లముతో భారీ బహిరంగ సభకు పిలుపు లక్షలాది నిర్వహించిన భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని లక్ష్యంతో మంగపేట మండలంలోని నరసింహ సాగర్ లో కరపత్రాన్ని తుడుం దెబ్బ నాయకులు ఆవిష్కరించడం జరిగింది,ఈ సందర్భంగా తుడుం దెబ్బ మండల అధ్యక్షుడు మాట్లాడుతూ – డిసెంబర్ 9 నిర్వహించనున్న చలో హైదరాబాద్ కు ప్రతి గూడెం ఆదివాసి గూడెం నుండి పెద్ద సంఖ్యలో తరలి రావాలని పిలుపునిచ్చారు. మండల వ్యాప్తంగా గ్రామ గ్రామాన ఆదివాసి ప్రజల్ని చైతన్య పరిచి భారీ సంఖ్యలో హైదరాబాదుకు తరలివచ్చే విధంగా మండల నాయకత్వం చైతన్యం చేయాలని అన్నారు. ఆదివాసి హక్కుల సాధన కోసం ప్రతి గ్రామం నుండి ప్రజలు స్వచ్ఛందంగా ఉద్యమంలో భాగస్వామ్యులు కావాలని అన్నారు. 1/70 చట్టాన్ని పూర్తిస్థాయిలో నిర్లక్ష్యం వహిస్తున్న ప్రభుత్వాలపై గళశీ ఇప్పుతున్న తుడుం దెబ్బ చేపట్టిన భారీ బహిరంగ సభను విజయవంతం చేసేందుకు ఆదివాసీలు తరలిరావాలని పిలుపునిచ్చారు. 50 ఏళ్లుగా లంబాడీలు అక్రమంగా ఎస్టి రిజర్వేషన్లను దోచుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జోనల్ విధానం పేరుతో ఏజెన్సీ ప్రాంతాన్ని ఉద్యోగులు తెలంగాణ ప్రభుత్వ దోపిడి చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తోలేం రామకృష్ణ చౌలశీ వెంకటేశ్వర్లు ప్రధాన కార్యదర్శి కొమరం. శివాజీ గ్రామ కమిటీ అధ్యక్షుడు వటం, శ్రీనివాస్ సంతోష్ ఆదినారాయణ సారయ్య గ్రామ మహిళలు గ్రామస్తులు సభ్యులు. పాల్గొన్నారు...

యువత ఉచిత కుట్టు మిషన్ ట్రైనింగ్‌ను వినియోగించుకోవాలి

- చింతూరు సర్పంచ్. తెల్లం సుమలత..
- కాఫెడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో29 మంది శిక్షణ పూర్తి చేసిన వారికి సర్టిఫికెట్లు అందజేత..





వాజేడు. ములుగు జిల్లా. నవంబర్ 17 (సూర్యోదయ వార్త.)

ములుగు జిల్లా వాజేడు మండలం అయ్యవారిపేట గ్రామంలో కాపేడు స్వచ్ఛంద సంస్థ ఉచిత మిషన్ ట్రైనింగ్ పొందిన నాలుగవ బ్యాచ్ కి 29 మందికి కాపేడు స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ లూర్డ్రాజ్ . చేయూతతో చింతూరు సర్పంచ్ తెల్లం సుమలత చేతుల మీదుగా మంగళవారం సర్టిఫికేట్ లు పంపించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముందుగా కాఫీడు సంస్థ ఏర్పాటు చేసినటువంటి ఉచిత మిషన్ ట్రైనింగ్ మా మారుమూరు ప్రాంతానికి ఉచిత మిషన్ ట్రైనింగ్ ఇవ్వటం అనేది చాలా సంతోషంగా ఉందని చింతూరు సర్పంచ్. సుమలత చెప్పడం జరిగింది. ఎవరైనా నేర్చుకోవాలని ఆసక్తికరంగా ఉంటే డబల్ బెడ్ రూమ్ కాలనీ వీధిలో ఉచితంగా నేర్పించబడుతుంది అని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాఫీడు స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ లు ర్దు రాజు హాజరు కావడం జరిగింది. ఈ కార్యక్రమానికి చింతూరు మాజీ సర్పంచ్ బుల్లేశ్వరరావు, వెంకటాపురం,వాజేడు,మండల కోఆర్డినేటర్ గొంది హనుమంత్, గొంది కామేశ్వరరావు, యానిమేటర్స్,, స్వరూప, రమాదేవి, దీపక, సుజల, ఉష, పద్మ, ప్రసాద్, మహిళా సంఘాలు భారీ ఎత్తున ఈ కార్యక్రమానికి పాల్గొనడం జరిగింది...

పెన్షన్ మంజూరు పత్రాలు పంపిణీ..

- లింగాల గ్రామపంచాయతీ పరిధిలో 22 మందికి పెన్షన్ మంజూరు పత్రాలు. మంత్రి సీతక్క చేతుల మీదుగా అందజేత.
- లింగాల గ్రామపంచాయతీ సర్పంచ్. మొదటి పల్లి రవీందర్.





తాడ్వాయి. ములుగు జిల్లా. నవంబర్ 17 (సూర్యోదయ వార్త. ములుగు ప్రతినిధి)

ములుగు జిల్లా తాడ్వాయి మండల కేంద్రంలో మంగళవారం లింగాల గ్రామపంచాయతీ ప్రజలకు పెన్షన్ మంజూరైన 22 మందికి పంచాయతీరాజ్ . శ్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క చేతుల మీదుగా వారికి మంజూరు పత్రాలు అంద జేయడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ రవీందర్ మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ నిరుపేదలకు అందిస్తున్న ప్రతి ఒక్క సంక్షేమ పథకాన్ని ప్రజలు స్వధీనీ యోగం చేసుకోవాలని లింగాల గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న అన్ని గ్రామాల ప్రజలను ఈ సందర్భంగా కోరారు. ఈ కార్య క్రమంలో మండల పరిషత్ ఎంపీడీవో -సర్పంచ్ మొగిలిపల్లి రవీందర్ పంచాయతీ సెక్రెటరీ మోడెమ్ రాజేష్. లింగాల గ్రామపంచాయతీ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి..

- యువత ఆన్ లైన్ వలలో చిక్కుకోవద్దు.. ఓటీపీలు అనుమానాస్పద లింకులతో జాగ్రత్త..
- సైబర్ భద్రతపై పోలీసుల అవగాహన.
- మంగపేట ఎస్సై. వి. మధుకర్.





మంగపేట. ములుగు జిల్లా. నవంబర్ 17 (సూర్యోదయ వార్త. ప్రతినిధి)

– ములుగు జిల్లా మంగపేట మండల కేంద్రంలోని కోమటిపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని పోచమ్మ గూడెం గ్రామాన్ని మంగపేట ఎస్సై. వి మధుకర్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది సహకారంతో ఆ గ్రామాన్ని సందర్శించారు. మారుతున్న సాంకేతిక పరిజ్ఞానంతో పాటు రోజురోజుకు పెరుగుతున్న సైబర్ నేరాలు పట్ల ప్రజలు పూర్తి అవగాహన కలిగి అప్రమత్తంగా ఉండాలని ఎస్సై. మధుకర్ సూచించారు. ఈ సందర్భంగా ఎస్సై. మధుకర్ మాట్లాడుతూ. ప్రస్తుత డిజిటల్ యుగంలో సాంకేతిక పరిజ్ఞానం ఎంతగానో ఉపయోగపడుతున్నప్పటికీ అదే సమయంలో సైబర్ నేరగాళ్లు అమాయకులను లక్ష్యంగా చేసుకొని మోసాలకు పాల్పడుతున్నారని వివరించారు. ముఖ్యంగా గుర్తు తెలియని వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్. సందేశాలు. అనుమానాస్పద లింకుల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు ఈ కార్యక్రమంలో మంగపేట సెకండ్ ఎస్సై. శ్రీకాంత్. పోలీస్ సిబ్బంది. గ్రామస్తులు. మహిళలు. యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు..

అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రజా ప్రభుత్వం అండ..

- అర్హులందరికీ చేయూత.. 659 మందికి నూతన పింఛన్ల మంజూరు పత్రాలు అందజేత
- ఒంటరి మహిళలు,వితంతువులు అధైర్యపడొద్దు..
- ప్రజా ప్రభుత్వం మీకు అండగా ఉంటుంది: మంత్రి సీతక్క





మంగపేట.. ములుగు జిల్లా. నవంబర్ 17(సూర్యోదయ వార్త)

ములుగు జిల్లా వంగపేట మండలంలో తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క విస్తృతంగా పర్యటించారు.ఈ సందర్భంగా మండల కేంద్రంలోని మంగళవారం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద,అలాగే రాజుపేటలో ఏర్పాటు చేసిన నూతన చేయూత పింఛన్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. ఒంటరి మహిళలు ,వితంతువులు ఎవరూ అధైర్యపడవద్దని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.సమాజంలో ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేదలు,వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలకు చేయూత పింఛన్లు ఎంతో ఆసరాగా నిలుస్తాయని తెలిపారు.మంగపేట మండలంలో మొత్తం 659 మంది లబ్ధిదారులకు నూతన చేయూత పింఛన్లు మంజూరు కాగా,వారికి మంత్రి సీతక్క చేతుల మీదుగా మంజూరు పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్, డిఆర్డిఓ ములుగు,ములుగు మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి,తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ డైరెక్టర్ గుమ్మడి సోమయ్య,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెట్టిపెల్లి వెంకటేశ్వర్లు,యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఇస్సార్ ఖాన్,పీఏసీఎస్ చైర్మన్ తోట రమేష్,ఎంపీడీవో బద్రు నాయక్, తహసీల్దార్ తోట రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు,అధికారులు,లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు...

ఉల్లిగడ్డ పాట్లులో ఉన్న లాభాలు...!



ఉల్లిపాయ పొట్టుతో ఎన్నో లాభాలున్నాయి. సాధారణంగా మనం ఇవి పనికిరావని భావించి పారవేస్తాం. కానీ ఈ ఉల్లిపాయ పొట్టు లేదా తొక్కలు ఇంటి పనుల్లో, అందం సంరక్షణలో, తోటపనుల్లో చాలా ఉపయోగపడతాయి. ఉల్లిపాయ పొట్టులో యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు, అనేక పోషకాలు ఉంటాయి. అందుకే ఇవి ఆరోగ్యానికి, రోజువారీ ఉపయోగాలకు సహాయపడతాయి. ప్రతిరోజూ వంటగదిలో చాలా కూరగాయలు, పండ్ల తొక్కలు, ఇతర వ్యర్థాలు జమ అవుతాయి. చాలామంది వాటిని పనికిరావని భావించి చెత్తబుట్టలో వేస్తారు. కానీ, నిజానికి వాటిలో కూడా అనేక ప్రయోజనాలు దాగి ఉంటాయి. అలాంటివాటిలో ఉల్లిపాయ పొట్టు కూడా ఒకటి. సాధారణంగా మనం ఇవి పనికిరావని భావించి పారవేస్తాం. కానీ ఈ ఉల్లిపాయ పొట్టు లేదా తొక్కలు ఇంటి పనుల్లో, అందం సంరక్షణలో, తోటపనుల్లో చాలా ఉపయోగపడతాయి. ఉల్లిపాయ పొట్టులో యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు, అనేక పోషకాలు ఉంటాయి. అందుకే ఇవి ఆరోగ్యానికి, రోజువారీ ఉపయోగాలకు సహాయపడతాయి. 1. సహజ ఎరువుగా.. ఉల్లిపాయ తొక్కలను సహజ ఎరువుగా ఉపయోగించవచ్చు. ఇవి మొక్కల పెరుగుదలకు సహాయపడతాయి. తొక్కలను నీటిలో నానబెట్టి ఆ నీటిని మొక్కలకు పోస్తే ఆకులు పచ్చగా, ఆరోగ్యంగా పెరుగుతాయి. 2. జుట్టు సంరక్షణకు.. ఉల్లిపాయ తొక్కలు జుట్టుకు కూడా ఎంతో మేలు చేస్తాయి. ఒక గిన్నెలో నీరు తీసుకుని ఉల్లిపాయ తొక్కలను వేసి మరిగించాలి. చల్లారిన తర్వాత ఆ నీటిని జుట్టుకు అప్లై చేయడం వల్ల జుట్టు మెరిసేలా, బలంగా, మందంగా మారుతుంది. 3. టీగా.. కొంతమందికి మాత్రమే తెలిసిన విషయం ఏమిటంటే.. ఉల్లిపాయ తొక్కలతో టీ కూడా తయారు చేయవచ్చు. ఈ టీ తాగడం వల్ల ఊబకాయం తగ్గడంలో సహాయపడుతుంది. అలాగే అలెర్జీలు, ఇన్ఫెక్షన్లు, అధిక రక్తపోటు సమస్యల నుంచి ఉపశమనం పొందడంలో కూడా ఉపయోగపడుతుంది. 4. చర్మ సంరక్షణకు.. ఉల్లిపాయ తొక్కలలో ఉండే యాంటీఆక్సిడెంట్లు చర్మానికి మేలు చేస్తాయి. తొక్కలను నీటిలో మరిగించి, చల్లారిన తర్వాత ఆ నీటిని చర్మానికి అప్లై చేస్తే చర్మం తాజాగా కనిపిస్తుంది. ఉల్లిపాయ తొక్కలను ఇంటి శుభ్రపరచడంలో కూడా ఉపయోగించవచ్చు. తొక్కలను నీటిలో మరిగించి ఆ నీటితో వంటగదిని లేదా ఇంటిని శుభ్రం చేస్తే దుర్వాసనలు తొలగిపోతాయి. దీనిని ప్రతిరోజూ కూడా ఉపయోగించవచ్చు.

వ్యాయామం చేయకుండానే బరువు తగ్గొచ్చు!

నేటి కాలంలో చక్కెర లేనిదే మన రోజు గడవదు. ఉదయం తాగే టీ, కాఫీ నుంచి రాత్రి తినే స్వీట్ల వరకు ప్రతి దాంట్లోనూ పంచదార ఒక అంతర్భాగమైపోయింది. అయితే, ఈ తీపి పదార్థాలు శరీరానికి చేసే నష్టం అంతా ఇంతా కాదు. అధిక బరువు,
టైప్-2 డయాబెటిస్, గుండె సంబంధిత సమస్యలు మరియు దంత క్షయానికి చక్కెర ప్రధాన కారణం. మరి కేవలం ఆహారంలో చక్కెరను పక్కన పెడితే ఎంత బరువు తగ్గొచ్చో తెలుసా? బరువు తగ్గాలని కఠినమైన వర్కౌట్లు చేస్తున్నా ఫలితం రావడం లేదా? అయితే మీరు తీసుకునే తీపి పదార్థాలపై ఒక్కసారి కన్నేయండి.
డాక్టర్ సుధీర్ కుమార్ ఒక 40 ఏళ్ల వ్యక్తిని ఉదాహరణగా తీసుకుని ఈ లెక్కలు వివరించారు. కేవలం పైన చెప్పిన ఆహార పదార్థాలను మానేయడం ద్వారా, సదరు వ్యక్తి నెలకు సుమారు 1.5 కిలోల బరువు తగ్గుతారని డాక్టర్ సుధీర్ కుమార్ తెలిపారు. ఏ విధమైన కొత్త వ్యాయామాలు చేయకుండానే ఏడాదికి సుమారు 18 కిలోల బరువు తగ్గే అవకాశం ఉంటుంది. లిక్విడ్ క్యాలరీల (సాఫ్ట్ డ్రింక్స్, జ్యూస్) వల్ల కడుపు నిండిన అనుభూతి కలగదు. వీటిని చాలా త్వరగా తాగేయొచ్చు, దీనివల్ల మనం తెలియకుండానే ఎక్కువ క్యాలరీలను శరీరానికి ఇస్తాం.
అందుకే ఇవి బరువు పెరగడానికి, డయాబెటిస్ మరియు ఫ్యాటీ లివర్ వ్యాధి రావడానికి ప్రధాన కారణమవుతున్నాయి. బయట దొరికే ఆహార పదార్థాలు కొనేముందు వాటిపై ఉండే న్యూట్రిషన్ లేబుల్స్ చదవండి. సాధ్యమైనంత వరకు సహజమైన పండ్లనే తినండి, రసాలు కాదు.చక్కెరను తగ్గించడం వల్ల శరీరంలో ఎనర్జీ లెవల్స్ కూడా బ్యాలెన్స్‌డ్‌గా ఉంటాయి. చక్కెరను మానేయడం అనేది కేవలం బరువు తగ్గడానికే కాదు, దీర్ఘకాలిక ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి కూడా ఎంతో ముఖ్యం. అయితే ఈ లెక్కలు అందరికీ ఒకేలా ఉండకపోవచ్చు. కాబట్టి మీ వయస్సు, ఆరోగ్య స్థితిని బట్టి సరైన డైట్ ప్లాన్ కోసం నిపుణులను సంప్రదించడం మంచిది.



వేసవిలో బొప్పాయి తింటే..!



బొప్పాయి పండు ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది. ఈ పండులో విటమిన్లు ఎ, సి, యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ముఖ్యంగా వేసవిలో ఈ పండు తినడం శరీరాన్ని చాలా చల్లగా ఉంచుతుంది. అందుకే చాలా మంది ఈ పండును తీసుకుంటారు. కానీ బొప్పాయి పండు తినడానికి ఎప్పుడు ఉత్తమ సమయమో చాలా మందికి తెలియదు. బొప్పాయి పండు ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది. ఈ పండులో విటమిన్లు ఎ, సి, యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ముఖ్యంగా వేసవిలో ఈ పండు తినడం శరీరాన్ని చాలా చల్లగా ఉంచుతుంది. అందుకే చాలా మంది ఈ పండును తీసుకుంటారు. కానీ బొప్పాయి పండు తినడానికి ఎప్పుడు ఉత్తమ సమయమో చాలా మందికి తెలియదు. బొప్పాయిలో కార్బోహైడ్రేట్లు, ఫైబర్, ప్రోటీన్, విటమిన్ సి, విటమిన్ ఎ, విటమిన్ బి9, పొటాషియం, మెగ్నీషియం, కాల్షియం, విటమిన్ బి1, విటమిన్ బి3, విటమిన్ బి5, విటమిన్ ఇ, విటమిన్ కె వంటి ముఖ్యమైన పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. ఇవి జీర్ణక్రియ, జుట్టు, చర్మానికి మేలు చేస్తాయి. ఉదయం ఖాళీ కడుపుతో లేదా అల్పాహారం సమయంలో బొప్పాయి పండును తినడం ఉత్తమం. ఇది రోజంతా జీర్ణవ్యవస్థలో సమతుల్యతను కాపాడుకోవడానికి సహాయపడుతుంది. అలాగే, బొప్పాయి ప్రేగులను నిర్విషీకరణ చేస్తుంది కాబట్టి, రాత్రిపూట కూడా తినవచ్చు. కానీ భోజనం తర్వాత కనీసం 3 నుంచి 4 గంటల వరకు పండ్లు తినకుండా జాగ్రత్తగా ఉండాలి. ఎందుకంటే భోజనం చేసిన వెంటనే తినడం వల్ల జీర్ణవ్యవస్థకు అంతరాయం కలుగుతుంది. బొప్పాయిలో పపైన్ అనే ఎంజైమ్ ఉంటుంది. ఇది ప్రోటీన్‌ను జీర్ణం చేయడంలో సహాయపడుతుంది. అల్పాహారంగా బొప్పాయి తినడం వల్ల జీర్ణవ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. మలబద్ధకం, గ్యాస్, ఆమ్లత్వం వంటి సమస్యలను నివారిస్తుంది. బొప్పాయిలో ఫైబర్ కూడా పుష్కలంగా ఉంటుంది. ఇది పేగులను శుభ్రపరుస్తుంది. కడుపును తేలికగా ఉంచుతుంది. రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడుతుంది. బొప్పాయి విటమిన్ సి రోగనిరోధక శక్తిని బలపరుస్తుంది. ఉదయం ఖాళీ కడుపుతో బొప్పాయి తినడం వల్ల శరీరానికి ఇన్ఫెక్షన్లు, వ్యాధులతో పోరాడటానికి శక్తి లభిస్తుంది. ఇది జలుబు, వైరల్ ఇన్ఫెక్షన్లు, ఇతర వ్యాధుల నుండి రక్షించడంలోనూ సహాయపడుతుంది. బొప్పాయి పండు ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది. ఈ పండులో విటమిన్లు ఎ, సి, యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ముఖ్యంగా వేసవిలో ఈ పండు తినడం శరీరాన్ని చాలా చల్లగా ఉంచుతుంది. అందుకే చాలా మంది ఈ పండును తీసుకుంటారు.

మధ్యాహ్నం నిద్రపోతే శరీరంలో ఏం జరుగుతుంది?



చాలా మందికి మధ్యాహ్నం భోజనం చేసిన తర్వాత కాసేపు అ కనుకు తీయడం అలవాటు. కొందరు దీన్ని సోమరితనంగా భావి మరికొందరు అలసటను తగ్గించుకునే మార్గంగా చూస్తారు. అయి మధ్యాహ్నం నిద్ర అందరికీ ఒకేలా పని చేయదని, అది మనం నిద్రపో సమయం, వ్యవధిపై ఆధారపడి ఉంటుందని వైద్య నిపుణులు స్పష్ట చేస్తున్నారు. ఢిల్లీకి చెందిన డాక్టర్ అజయ్ కుమార్ విశ్లేషణ ప్రకారం మధ్యాహ్నం పూట 20 నుండి 30 నిమిషాల చిన్న విశ్రాంతి వల్ల ప సామర్థ్యం, ఏకాగ్రత మెరుగుపడతాయి. రాత్రి నిద్ర సరిగ్గా లేని వా లేదా శారీరక శ్రమ అధికంగా చేసే వారికి ఈ చిన్న నిద్ర రీఛార్జ్ పనిచేస్తుంది. మనస్సును ప్రశాంతంగా ఉంచి, మిగిలిన రోజంతా త్సాహంగా గడిపేలా చేస్తుంది. గంట దాటితే ముప్పే:
మధ్యాహ్నం నిద్ర ప్రయోజనకరమే అయినప్పటికీ అది గంట దా మాత్రం అనర్థాలు తప్పవని వైద్యులు హెచ్చరిస్తున్నారు. గంట క ఎక్కువ నిద్రపోతే లేచిన తర్వాత తలనొప్పి, బద్ధకం, శరీరం బరువు అనిపించడం వంటి సమస్యలు వస్తాయి.

పాన్ ఇండియా మూవీలో మమిత...



'ప్రేమలు' సినిమాతో ఓవర్ నైట్ స్టార్‌గా మారిపోయి యూత్‌తో పాటు ఫ్యామిలీ ఆడియన్స్‌లో కూడా ఫుల్ క్రేజ్ తెచ్చుకుంది యంగ్ బ్యూటీ మమితా బైజు. ఈ మలయాళ ముద్దుగుమ్మ యాక్టింగ్‌తో పాటు తన క్యూట్ ఎక్స్‌ప్రెషన్స్‌తో కుర్రకారు హృదయాలను దోచుకుంది. దీంతో వరుస ఆఫర్లు దక్కించుకోవడమే కాకుండా.. బ్యాక్ టు బ్యాక్ హిట్స్ తన ఖాతాలో వేసుకుంది. ఈ క్రమంలోనే ఈ అమ్మడు నటించిన విశ్వనాథ్ అండ్ సన్స్, జన నాయగన్, బెత్లెహెం కుటుంబ యూనట్ వంటి చిత్రాలు బాక్సాఫీస్ వద్ద భారీ కలెక్షన్స్ రాబట్టి మమితకు గోల్డెన్ లెగ్ పేరును తెచ్చిపెట్టాయి. ఇందులో భాగంగానే తాజాగా మమిత ఖాతాలో మరో పాన్ ఇండియా ప్రాజెక్ట్ చేరినట్లు తెలుస్తుంది. 2024లో వచ్చి సంచలన బ్లాక్‌బస్టర్ 'హనుమాన్' చిత్రానికి సీక్వెల్‌గా ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో తెరకెక్కుతున్న హై-బడ్జెట్ మైథలాజికల్ సూపర్ హీరో యాక్షన్ చిత్రం 'జై-హనుమాన్'. 'ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్' లో భాగంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందుతోన్న ఈ చిత్రంలో 'కాంతార' ఫేమ్ రిషబ్ శెట్టి హనుమంతుడి పాత్రలో కనిపించబోతుండగా.. ఇందులో కీలకమైన పాత్ర కోసం మమితా బైజును సంప్రదించారట మేకర్స్. ఇప్పటికే కథ చర్చలు జరిగి మమిత కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చి ఈ పాన్-ఇండియా మైథలాజికల్ యూనివర్స్‌లోకి అడుగు పెట్టినట్లు సమాచారం. ఈ పాత్రపై అధికారిక ప్రకటన రానప్పటికీ ప్రజెంట్ ఇందుకు సంబంధించిన పోస్టులు వైరల్ కావడంతో ఫ్యాన్స్ ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

నచ్చితే అమ్మాయిని అయినా పెళ్లి చేసుకుంటా!

– నటి, సింగర్ స్నిగ్ధ నయని

'అలా మొదలైంది' సినిమాతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చి మంచి పాపులారిటీ సంపాదించుకున్న నటి, సింగర్ స్నిగ్ధ నయని తాజాగా చేసిన వ్యాఖ్యలు నెట్టింట హాట్ టాపిక్‌గా మారాయి. కొంతకాలంగా సినిమాలకు దూరంగా ఉంటున్న ఆమె.. సింగింగ్ షోలతో పాటు సోషల్ మీడియాలోనూ ఫుల్ యాక్టివ్‌గా ఉంటున్నారు. అయితే ఇటీవల ఆమె ఓ అమ్మాయితో కలిసి పెళ్లి చేసుకున్నట్లుగా సోషల్ మీడియాలో ఓ వీడియోను షేర్ చేయడం పెద్ద సంచలనంగా మారింది. అంతేకాకుండా హనీమూన్‌కి కూడా వెళ్లడంతో ఆ వీడియోలు కాస్త వైరల్ కావడంతో నెటిజన్లు ఆమె నిజంగానే వివాహం చేసుకున్నారంటూ రకరకాలుగా చర్చించుకున్నారు. ఈ నేపథ్యంలో, తాజాగా ఒక యూట్యూబ్ చానెల్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో స్నిగ్ధ ఈ పెళ్లి రూమర్లపై స్పందిస్తూ అసలు నిజం బయటపెట్టారు. కేవలం సరదాగా రీల్స్ కోసం మాత్రమే ఆ వీడియో చేశానని, కానీ అందరూ దానిని నిజమైన పెళ్లి అనుకుని పొరబడ్డారని ఆమె స్పష్టం చేశారు. ఈ వీడియో చూసి తన బంధువులు కూడా నిజమేనని నమ్మి తనకు వరుసగా ఫోన్లు చేశారని గుర్తు చేసుకున్నారు. తమకు చెప్పకుండా రహస్యంగా పెళ్లి ఎందుకు చేసుకున్నావని బంధువులు నిలదీసినట్లు ఆమె తెలిపారు. ప్రస్తుతానికి తాను లెస్బియన్ కాదని, అమ్మాయినేనని క్లారిటీ ఇచ్చారు.



'కరికాల' అద్భుత ప్రపంచంలోకి కేథరిన్



సుబ్బు' వంటి సినిమాలతో ప్రేక్షకులను అలరించారు. ఇక ఇప్పు ఆయన ప్రధాన పాత్రలో 'కరికాల' అనే భారీ ఫాంటసీ అడ్వెంచ మూవీ తెరకెక్కుతోంది. 'శంబాల' సినిమాతో హ్యాట్రిక్ హిట్ కొట్టి డైరెక్టర్ యుగంధర్ ముని ఈ చిత్రాన్ని ఎంతో ప్రతిష్టాత్మకం రూపొందిస్తున్నారు. సైనింగ్ పిక్చర్స్ బ్యానర్‌పై సోషియో ఫాంట ద్రామాగా వస్తున్న ఈ సినిమాను పాన్ ఇండియా స్థాయిలో రెం భాగాలుగా విడుదల చేయనున్నారు. తెలుగు, తమిళం, హిందీ భాష 'కరికాల: చాప్టర్ 1'ను 2027 జూలై 2న, అలాగే 'కరికాల: చా 2'ను 2027 అక్టోబర్ 28న థియేటర్లలోకి తీసుకురాబోతున్నట్లు చి బృందం ఇప్పటికే ప్రకటించింది. ప్రస్తుతం శరవేగంగా షూటిం జరుపుకుంటున్న ఈ బిగ్ ప్రాజెక్ట్‌లోకి తాజాగా ఓ హాట్ బ్యూటీ ఎం ఇచ్చింది. ఈ చిత్రంలో గ్లామరస్ నటి కేథరిన్ నటిస్తున్నట్లు మేక అధికారికంగా ప్రకటించారు. 'శంబాల'సినిమాతో హ్యాట్రిక్ హిట్ కొట్టి డైరెక్టర్ యుగంధర్ ముని ఈ చిత్రాన్నిఎంతో ప్రతిష్టాత్మకంగా రూపొం స్తున్నారు. సైనింగ్ పిక్చర్స్ బ్యానర్‌పై సోషియో ఫాంటసీ డ్రామా వస్తున్న ఈ సినిమాను పాన్ ఇండియా స్థాయిలో రెండు భాగాలు విడుదల చేయనున్నారు. తెలుగు, తమిళం, హిందీ భాషల్లో 'కరికా చాప్టర్ 1'ను 2027 జూలై 2న,అలాగే 'కరికాల: చాప్టర్ 2'ను 202 అక్టోబర్28నథియేటర్లలోకి తీసుకురాబోతున్నట్లు చిత్ర బృందం ఇప్పటి ప్రకటించింది.'కరికాల అద్భుతప్రపంచంలోకి కేథరిన్ థ్రెసాకు స్వాగతం ఒకకొత్త సౌందర్యం, రహస్యంఅద్భుతమైన అధ్యాయం" అంటూ మేక ఓ క్రేజీ పోస్టర్‌ను షేర్ చేసి సినిమాపై భారీ హైప్ క్రియేట్ చేశారు

మణిరత్నం, విజయ్ సేతుపతి కాంబోలో మూవీ!

టాలెంటెడ్ డైరెక్టర్ మణిరత్నం, మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి కాంబినేషన్‌లో ఓ సినిమా రాబోతున్న విషయం తెలిసిందే. నేచులర్ బ్యూటీ సాయి పల్లవి హీరోయిన్‌గా నటిస్తున్న ఈ మూవీకి 'ఇంజి వెల్లం' అనే ఆసక్తిక టైటిల్‌ను ఫిక్స్ చేశారు మేకర్స్. ప్రజెంట్ షూటింగ్ శరవేగంగా జరుపుకుంటున్న ఈ మూవీకి సంబంధించి తాజాగా ఓ క్రేజ్ న్యూస్ నెట్టింట చక్కర్లు కొడుతోంది. సాధారణంగా ఒక్కో సినిమాకు దాదాపు ?15 కోట్లు తీసుకుంటారని ప్రచారంలో ఉన్న మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి.. మణిరత్నం సినిమా కోసం కేవలం ?6 కోట్లకే నటిస్తున్నారంటూ కోలీవుడ్ వర్గాల నుంచి సమాచారం. 2018లో వచ్చిన 'చెక్క చివంత వానం', 'నవాబ్' తర్వాత మణిరత్నంతో విజయ్ సేతుపతికి ఇది మూడో సినిమా కావడంతో సినిమాపై భారీ హైప్ నెలకొంది. ఇక వీరిద్దరి మధ్య ఉన్న ఆ అనుబంధంతోనే సేతుపతి తన రెమ్యునరేషన్‌ను ఈ సినిమా కోసం ఏకంగా 60% తగ్గించుకున్నట్లు టాక్. దీంతో ప్రజెంట్ ఈ వార్త కోలీవుడ్‌తో పాటు టాలీవుడ్‌లో కూడా హాట్ టాపిక్‌గా వైరల్ అవుతున్నది. కాగా.. ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్న ఈ రొమాంటిక్ డ్రామా ఫస్ట్ లుక్‌లో వర్షంలో తడుస్తున్న జంటను చూసి అభిమానుల్లో ఇప్పటికే ఆసక్తి



పెరిగింది. కథ, పాత్రల వివరాలను మేకర్స్ ఇంకా వెల్లడించలేదు. 2027 జనవరిలో విడుదలకు సిద్ధమవుతున్న ఈ సినిమాకు సంబంధించిన మరిన్ని అప్డేట్స్ త్వరలో రానున్నాయి.